TGTEL/26/A0372

మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 69 మంగళవారం, ఏప్రిల్ 07, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే

# శంకుస్థాపన చేస్తాం

- ఆదిలాబాద్ జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి
- త్వరలోనే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేస్తామని వెల్లడి
- జూన్ 2లోపు ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు శిలాఫలకం
- దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు
- సీఎం రేవంత్ కీలక ప్రకటన



ఆదిలాబాద్ :ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు యూనివర్సిటీని మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. ఆదిలాబాద్? జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బాసర ఆలయం అభివృద్ధికి రూ.220 కోట్లు మంజూరు చేశామని ఆయన పేర్కొన్నారు. దేశంలోనే గొప్ప సరస్వతి ఆలయంగా బాసరను అభివృద్ధి చేస్తామన్నారు. గూడెం సత్యనారాయణ ఆలయాన్ని కూడా అభివృద్ధి చేస్తామన్నారు.తెలంగాణలో కొత్త ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు రేవంత్ సర్కార్ చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టు పనులు వేగంగా జరుగుతున్నాయి. తాజాగా ఆదిలాబాద్ కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు అంశంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. జూన్ 2లోపు ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శిలాఫలకం వేస్తామని చెప్పారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శ్రీకారం చుట్టారు. అనంతరం పిప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొని ప్రసంగించారు.'ఇక్కడి నాయ కులు కొత్త ఎయిర్‌పోర్టు కావాలని అడిగారు. ఇప్పటికే ఎయిర్‌పోర్టు అంశంపై ప్రధాని మోదీ, మంత్రులు రామ్మోహన్ నాయుడు, రాజ్‌నాథ్ సింగ్‌తో మాట్లాడాం. త్వరలోనే వీలైతే జూన్ 2 తేదీ లోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి శిలాఫలకం వేసే బాధ్యత నేను తీసుకుంటా. ఎయిర్‌పోర్టుతో పాటు ఆదిలాబాద్ ప్రాంతాన్ని గొప్ప పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం. దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడను ఆదిలాబాద్‌కు మంజూరు చేసి ఇక్కడి ఆదివాసీలకు ఉపాధి మార్గాలు చూపిస్తాం. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. దానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగంగా సాగుతోంది. ఆదిలాబాద్‌లో యూనివర్సిటీ కోరుతున్నారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆదిలాబాద్‌కు కొత్త యూనివర్సిటీ ఇస్తాం. త్వరలోనే దాని ప్రారంభోత్సవం ఉంటుంది.' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.బాసర ఆలయానికి మహర్దశఇక అంతకు ముందు నిర్మల్ జిల్లా బాసరలో ముఖ్యమంత్రి రేవంత్ పర్యటించారు. కుటుంబంతో కలిసి శ్రీజ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. తమ మనవడు రియాన్ష్కు ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం బాసర ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. సరస్వతి దేవాలయ విస్తరణ పనులకు ఇప్పటికే అధికారులు రూ.225 కోట్లతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు.అమ్మవారి గర్భాలయం, అర్ధ మండపం, మాడ వీధులు, కోనేరు, రాజ గోపురం, ఇతర గోపురాలు, ఉత్తర ద్వారాల అభివృద్ధి నిర్మాణాలకు సంబంధించి అనుమతులను శృంగేరి పీఠం నుంచి తీసుకున్నారు. ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు విస్తరించనున్నారు. ఆలయం ఉత్తరం వైపు 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల చొప్పున గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారాలను అత్యద్భుతంగా అభివృద్ధి చేయనున్నారు.ఇక ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ పిప్పిరి ఎత్తిపోతల పథకం, తేజపూర్ ఎత్తిపోతల పథకం, బుగ్గారం ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. ఆదిలాబాద్ గ్రామీణ మండలం లాండసాంగి చెక్‌డ్యాం, నాగోబా ఆలయ సుందరీకరణ అభివృద్ధి పనులకు రూ.20.40 కోట్లు, బోథ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవనం, పొచ్చరలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు.

'సీఎం దేవుడేమీ కాదు! మోదీ, పినరయి విజయన్

# అహంకారులు



**లాస్‌పేట్:** అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే పుదుచ్చేరి రాష్ట్ర హోదా కల్పిస్తుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. పుదుచ్చేరిలోని ప్రాంతీయ నాయకులను బీజేపీ పక్కనపెట్టి రిమోట్ కంట్రోల్ ద్వారా పాలన సాగిస్తోందని విమర్శిం చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే 6 నెలల్లో గా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపిస్తామని భరోసా ఇచ్చారు. లాస్‌పేట్‌లో సోమవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పుదుచ్చేరిలోని నిరుద్యోగ యువతకు ప్రతినెలా రూ.2,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో కొత్తగా 30,000 ఉద్యోగాల కల్పన, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్ల వరకూ సడలిస్తామని వాగ్దానం చేశారు. ప్రతి కుటుంబానికి రూ.20 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. పుదుచ్చేరిలో పారిశ్రామిక, వస్త్ర పరిశ్రమలు తగ్గిపోయాయని, 100 వరకూ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చెప్పారు. పాండిచ్చేరిలో నకిలీ డ్రగ్స్ తయారీ రాకెట్ నడుస్తోందని, నకిలీ మందులు తయారవుతున్నాయనీ, అయినప్పటికీ ఎలాంటి చర్యలు లేవని తప్పుపట్టారు.అన్ని కాంటాక్టుల్లోనూ ప్రభుత్వం 30 శాతం కమిషన్ తీసుకుంటున్న వ్యవహారం అందరికీ తెలిసిందేనని, ప్రభుత్వం కలెక్షన్ ఏజెంట్‌గా మారిందని రాహుల్ విమర్శించారు. ప్రతి టోల్‌గేట్ వద్ద బలవంతంగా ప్రజల నుంచి సొమ్ములు వసూళ్లు చేస్తున్నారని, ప్రజల నుంచే కాకుండా దేవుళ్లు, దేవాలయ భూములను కూడా ప్రభుత్వం ఆక్రమించుకుంటోందని ఆరోపించారు. కాగా, 30 మంది సభ్యుల పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# అమ్మవారి ఆశీస్సులతో

## బాసర అభివృద్ధికి బాటలు వేసిన సీఎం రేవంత్.



**నిర్మల్ జిల్లా:** నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర జ్ఞాన సరస్వతి ఆలయం త్వరలోనే సరికొత్త రూపును సంతరించ ుకోనుంది. తాజా గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ పర్యటనలో ఆయన కేవలం మొక్కులు చెల్లించుకోవడమే కాకుండా, బాసర క్షేత్రాన్ని యాదాద్రి తరహాలో గొప్పగా తీర్చిదిద్దేందుకు కీలక అడుగు వేశారు.

**- కుటుంబ సమేతంగా మనవడికి అక్షరాభ్యాసం**

ఆదివారం బాసరకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఎం, తన మనవడికి ఆలయ మండపంలో అక్షరాభ్యాసం చేయించారు. చదువుల తల్లి సన్నిధిలో తమ కుటుంబ సభ్యుడి విద్యాభ్యాసం ప్రారంభం కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

**- రూ. 225 కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభం**


భక్తుల సౌకర్యార్థం, ఆలయ ప్రాశస్త్యాన్ని పెంచేందుకు రూ. 225 కోట్ల భారీ బడ్జెట్‌తో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ నిధులతో ఆలయ విస్తరణ, భక్తుల కోసం క్యూలైన్లు, వసతి గదులు, ఇతర మౌలిక సదుపాయాలను మెరుగుపరచనున్నారు. రాబోయే రోజుల్లో బాసర క్షేత్రం ఆధ్యాత్మికంగా మరింత శోభాయమానంగా మారనుంది.

**- ఆకట్టుకుంటున్న మాస్టర్ ప్లాన్ నమూనా**

ఆలయ పునరభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే ఒక మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఆలయ కొత్త నమూనా లోని ఒక భాగాన్ని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నమూనాలో ఆలయ నిర్మాణం ఎంతో భక్తిభావం ఉట్టిపడేలా, విశాలంగా కనిపిస్తోంది. పాత తనం ఉట్టిపడుతూనే, ఆధునిక సౌకర్యాలతో ఈ క్షేత్రాన్ని తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది.

# భూగర్భ జలాలు పెంచాం

## ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిది




**అనంతపురం:** బ్యాంకుల్లో డబ్బు దాచినట్లే భూగర్భాన్ని జల బ్యాంకుగా మారుద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అలా చేస్తే ఏపీలో కరవే ఉండదన్నారు. చెరువులు, సాగునీటి కాలువల్ని ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా వదులుకోవాలని స్పష్టం చేశారు. లేదంటే అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు."నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత" అంటూ అనంతపురం జిల్లా యాడికిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. తొలుత భూగర్భ జలాల పెంపు విధానాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఉత్తమ విధానాల గురించి కలెక్టర్, ఎమ్మెల్యేలు సీఎంకు వివరించారు. ప్రతీ ఎకరాకు నీరిచ్చే బాధ్యత ప్రభుత్వానిదని చెప్పిన సీఎం దాన్ని సద్వినియోగం చేసుకునే బాధ్యత ప్రజలదని స్పష్టం చేశారు. రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నట్లు ప్రకటించారు.భూగర్భ జలాలు పెంచాం – ప్రతీ ఎకరాకు అనంతపురంలో జిల్లాలో భూగర్భ జలాలను 11.25 మీటర్లకు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. నీటిఎద్దటి లేకుండా చేసేందుకు అండగా ఉంటామన్నారు. రాయలసీమలో సాగునీటి కోసం కొట్లాటలు ఉండేవని గుర్తు చేశారు. అన్నమయ్య జిల్లాలో భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. భూగర్భ జలాలు పెరిగితే కరెంట్ ఖర్చులు కూడా తగ్గుతాయన్నారు.వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి : "శ్రీశైలం, మల్యాలలో పంపులు పెట్టి నీరు తెస్తున్నాం. యాడికి మండలాన్ని పూర్తిగా సస్యశ్యామలం చేసే బాధ్యత మాది. ఈ ఏడాది 70 టీఎంసీల నీటిని అనంతపురం జిల్లాకు తీసుకువచ్చాం. నీరు సమృద్ధిగా ఉంటేనే రాయలసీమ రతనాలసీమగా మారుతుంది. దేశంలోనే ఎక్కువ పళ్లు, కూరగాయలు పండే జిల్లాగా అనంతపురాన్ని మారుస్తాం. గోదావరి, కృష్ణా నుంచి వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయి. గంగా నుంచి కావేరి వరకు నదుల అనుసంధానం జరగాలి. ఈ 21 నెలల్లో పోలవరం డయాఫ్రం వాల్ కొత్తది కట్టాం" అని చంద్రబాబు తెలిపారు.

### మొయినాబాద్ డ్రగ్స్ కేసు నిందితుల కస్టడీ.. తీర్పు వాయిదా వేసిన కోర్టు



**హైదరాబాద్, ఏప్రిల్ 04:** మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో నిందితుల కస్టడీ, బెయిల్ పిటిషన్లపై సోమవారం ఉప్పరపల్లి కోర్టులో వాదనలు ముగిశాయి. ఈ కేసులో తీర్పును మంగళవారానికి కోర్టు వాయిదా వేసింది. సోమవారం ఉప్పరపల్లి కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఈ కేసులో ముగ్గురు నిందితులు దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టు దృష్టికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీసుకెళ్లారు.ఈ డ్రగ్స్ కేసులో లోతైన దర్యాప్తు జరపాల్సి ఉందని కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఈ నిందితులను మరో 5 రోజులపాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టు ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. మరోవైపు పోలీసుల కస్టడీకి పూర్తిగా సహకరించారని..

# భారతీయ యువత

## ఉద్యోగాలు సృష్టించే వారుగా ఎదగాలి




**హైదరాబాద్ :** భారతీయ యువత కేవలం ఉద్యోగాల కోసం వెతికేవారు గా కాకుండా, పారిశ్రామికవేత్తలుగా మారి ఉద్యోగాలను సృష్టించేవారు గా ఎదగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన 'ఫైర్‌సైడ్ చాట్'లో ఆయన పాల్గొని ప్రసంగించారు.భారత్ ఆర్థిక గమనం, కృత్రిమ మేధ (ఏఐ), వ్యవస్థాపకత, మారుతున్న ఉద్యోగ రంగాలపై తన లోతైన విశ్లేషణలను విద్యార్థులతో పంచుకున్నారు. న్యూయార్క్ నగరంలోని కొలంబియా బిజినెస్ స్కూల్ వార్షిక సదస్సులో ప్రసంగించిన అనంతరం ప్రత్యేక చర్చ గోష్టిలో కేటీఆర్ పాల్గొన్నారు. ఐటీ, పారిశ్రామిక రంగాలు, భారతదేశ ప్రగతి, నిరుద్యోగం, యువత, గెలుపు ఓటముల వంటి అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.గడిచిన దశాబ్ద కాలంలో భారత్ భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పేర్కొన్నారు. 3జీ, 4జీ, 5జీ వంటి టెలికాం సాంకేతికతలను భారత్ ప్రపంచ దేశాల కంటే ముందుగానే అందిపుచ్చుకుందని గుర్తుచేశారు. అయితే, ఇప్పుడు భారత్ ఒక కీలక దశలో ఉందని, ఇతర దేశాల అభివృద్ధి నమూనాలను యథాతథంగా కాపీ కొట్టే (జశీజూ-ూఝర్వ) పరిస్థితి లేదని అన్నారు. సొంతంగా, వినూత్నంగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.ఏఐ ముప్పు పొంచి ఉంది..ఏఐ ముప్పు పొంచి ఉందని, అప్రమత్తత అవసరమని కేటీఆర్ సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పెను మార్పులు తీసుకురాబోతోందని కేటీఆర్ హెచ్చరించారు. ఏఐ వల్ల రాబోయే రోజుల్లో మిలియన్ల కొద్దీ ఉద్యోగాలు ప్రభావితమవుతాయి. ఈ ముప్పు వాస్తవం. చాలా దగ్గరలో ఉంది. ఈ మార్పును తట్టుకోవడానికి ప్రభుత్వాలు కానీ, సమాజం కానీ ఇంకా సిద్ధంగా లేవని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విప్లవాన్ని తట్టుకోవాలంటే యువత నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచు కోవాలని , మారుతున్న కాలానికి అనుగుణంగా తమను తాము మలచుకోవాలని సూచించారు. తాజాగా ఒరాకిల్ సంస్థ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించిన అంశాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారు.హైదరాబాద్ తరహా ఇన్నోవేషన్ హబ్‌లు కావాలి.

## దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు

# పుష్కలంగా ఆహార నిల్వలు




**న్యూ ఢిల్లీ :**పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసా ధారణ హెచ్చుతగ్గులేమీ లేవని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో ధరలను నిరంతరం పర్యవేక్షి స్తున్నామని తెలిపింది. ప్రజా పంపిణీ వ్యవస్థ అవసరాలకు, అలాగే ఏవైనా అత్యవసర పరిస్థి తులకు సరిపడా గోధుమలు, బియ్యం నిల్వలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి అనుపమ్ మిశ్రా వ్యాఖ్యానించారు. "దేశంలో ఆహార భద్రత పరిస్థితిని వినియోగదారుల వ్యవహారాల శాఖ నిశితంగా గమనిస్తోంది. ఆహార పదార్థాల ధరలను పర్యవేక్షిస్తున్నాం. అలాగే ఆహార పదార్థాల నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. దేశవ్యాప్తంగా ఉన్న 528 కేంద్రాల నుంచి వినియోగదారుల వ్యవహారాల శాఖ ప్రతిరోజూ 40 రకాల వస్తువుల ధరలను పొందుతుంది. హోల్‌సేల్, రిటైల్ ధరలు మొబైల్ యాప్‌లో అప్డేట్ చేస్తున్నాం. ఇప్పటివరకు మేము గమనించిన వరకు నిత్యావసర వస్తువుల ధరల్లో ఎటువంటి అసాధారణ హెచ్చుతగ్గులు లేవు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది పప్పుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా ఉంది. ప్రభుత్వం వద్ద 28 లక్షల టన్నుల పప్పుధాన్యాల బఫర్ స్టాక్ ఉంది. ఉల్లిపాయలు, బంగాళదుంప, టమాటాల ఉత్పత్తి దాదాపు గతేడాది స్థాయిలోనే ఉంది. " అని అనుపమ్ మిశ్రా పేర్కొన్నారు.

# చొరబాటుదారులను

## బాధితులుగా చూపిస్తున్న కాంగ్రెస్



**అసోం:** కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం విమర్శల వర్షం గుప్పించారు. అసోంలో చొరబాటుదారులకు కాంగ్రెస్ మద్దతు ఇస్తోందని, అక్రమ భూఆక్రమణలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అడ్డుకుంటోందని ఆరోపించారు. బార్పేటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన, చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణించే చట్టాలను తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, దీని ద్వారా స్వదేశీ ప్రజలు ప్రమాదంలో పడుతుందని మోదీ పేర్కొన్నారు."బీజేపీ అసోంలోని అక్రమ భూఆక్రమణలను అరికట్టాలని చూస్తోంది. కానీ కాంగ్రెస్ బహిరంగంగానే చొరబాటుదారులకు మద్దతు ఇస్తోంది. పైగా అక్రమ ఆక్రమణలకు అడ్డుకట్టవేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకిస్తోంది. అసోంలో కాంగ్రెస్ ఎలాంటి చట్టాన్ని తీసుకురావాలని అనుకుంటోందంటే, ఎవరైనా చొరబాటుదారుడు అనే పదాన్ని ఉపయోగిస్తే, వారు జైలుకు వెళ్లే పరిస్థితి వస్తుంది. కాంగ్రెస్ పార్టీ చట్టంలోనే చొరబాటుదారులను 'బాధితులు'గా పరిగణిస్తుంది. దీని వల్ల మెజారిటీ స్వదేశీ ప్రజలు జైలు శిక్ష ముప్పును ఎదుర్కోవాల్సి వస్తుంది.""శ్రీమంత శంకరదేవ, మాధవదేవ, దామోదరదేవ, హరిదేవ్ మొదలైన వైష్ణవ సాధువుల పవిత్ర మఠాలకు చెందిన వేల బిగాల భూమి బార్పేటలో ఉంది. ఆ భూమిని చొరబాటుదారులు ఆక్రమించుకునేందుకు కాంగ్రెస్ అనుమతించింది. దీనితో చాలా భూభాగం అక్రమ ఆక్రమణలకు గురైంది' అని మోదీ ఆరోపించారు.

# 100 - రోజుల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం లో - చెరువుల పునరుద్ధరణ ప్రారంభించిన - శాసనసభ్యులు కొలికపూడి

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,ఏప్రిల్.7**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూగర్భ జలాల పెంపుదల,నీటి సంరక్షణ కోసం నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో ఏప్రిల్ 6,2026,నుండి జూలై 14, 2026 వరకు 100,రోజుల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం చేపట్టిన శాసనసభ్యులు.

ఈ కార్యక్రమం కింద సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో చెరువుల పునరుద్ధరణ,చెక్ డ్యామ్‌ల నిర్మాణం మరియు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులను ఏ. కొండూరు మండలం,రేపూడి గ్రామంలో ప్రారంభించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

ఈ సందర్భంగా శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ,భూగర్భ జలాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వర్షపు నీటిని సమర్థంగా నిల్వ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరత సమస్యను అధిగమించవచ్చని అన్నారు.




చెరువులు,కాలువలు శుభ్రపరిచే పనులు వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి మట్టం పెరగడం, వ్యవసాయానికి అవసరమైన నీటి లభ్యత మెరుగుపడటం,పంటల దిగుబడులు పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.

అలాగే సాగునీటి సంఘాల సభ్యులు చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**100 – రోజుల ప్రత్యేక డ్రైవ్ ద్వారా చేయ పనులు**

చెరువుల లోతు పెంపు,మట్టి తొలగింపు పనులు చేపట్టడం, కాలువల శుద్ధి,మరమ్మత్తులు పూర్తి చేయడం,వర్షపు నీటి సేకరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం

భూగర్భ జలాల మట్టాన్ని స్థిరంగా పెంచడం,రైతులకు సాగునీటి లభ్యతను మెరుగుపరచడం వంటి పనులు చేయడం జరుగుతుందని తెలియజేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,సాగునీటి సంఘాల సభ్యులు,పార్టీ నాయకులు,రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గుడ్ లైఫ్ పాలిక్లినిక్ ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్.



**కొండాపూర్ మన మహతి న్యూస్ ఏప్రిల్ 6:**

ప్రేమ్ నగర్ ఏ–బ్లాక్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన గుడ్ లైఫ్ పాలిక్లినిక్ ను కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా గుడ్ లైఫ్ పాలిక్లినిక్ వైద్యులు డా. యం. ప్రశాంత్, డా. కే. కార్తీక్ ల కి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బస్తీలలో నివసించే పేద ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం చాలా ఆనందకరమైన విషయమని తెలిపారు. ఆర్థికంగా బలహీన వర్గాల వారు పెద్ద ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితుల్లో, ఇలాంటి పాలిక్లినిక్‌లు వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ గుడ్ లైఫ్ పాలిక్లినిక్‌లో అనుభవజ్ఞులైన వైద్యులు సేవలందించనున్నారు.

జనరల్ ఫిజీషియన్‌తో పాటు పిల్లల వైద్యులు, మహిళల ఆరోగ్య నిపుణులు (గైనకాలజిస్ట్), మరియు ఇతర స్పెషలిస్టులు కూడా అందుబాటులో ఉన్నారు. తక్కువ ఖర్చుతో పరీక్షలు, మందులు అందించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా సీనియర్ నాయకులు నాగరాజు, సయ్యద్ ఉస్మాన్, షేక్ ఇమామ్, షేక్ జలీల్, సయ్యద్ ఘని, మంగలి కృష్ణ, సంజు, సయ్యద్ అమీనుద్దీన్, నదీమ్, సంతోష్, విజయ్ కుమార్, అబ్దుల్ రజాక్, హనుమంతు రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులో ఘనముగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు - నిర్వహించిన జన సైనికులు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.7**

తిరువూరు పట్టణంలో పౌరసరఫరాల శాఖ మంత్రి మరియు జనసేన పార్టీ పిఏసిఎస్ చైర్మన్ నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన తిరువూరు నియోజకవర్గ జన సైనికులు. తిరువూరు అన్నా క్యాంటీన్ వద్ద కేక్ కటింగ్ నిర్వహించారు.అనంతరం పేదలకు అన్నా క్యాంటీన్ లో భోజనం సదుపాయం ఏర్పాటు చేశారు.

స్వయంగా భోజనం వడ్డించిన జనసైనికులు.నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు జనసేన పార్టీకి నాదెండ్ల మనోహర్ చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంలో కూటమి ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రి గా బాధ్యతాయుతంగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు మనోహర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన




పార్టీ తిరువూరు మండల అధ్యక్షుడు పరసా పుల్లారావు,టౌన్ నాయకులు లింగినేని సుధాకర్,(అడ్వకేట్) పసుపులేటి రవీంద్ర, పసుపులేటి నరేష్ మిత్ర (పండు) రామిశెట్టి జగన్ పెరుమాళ్ళ మనోజ్ ఆర్జా ప్రసాద్ పల్లెలపాటి రవి రామిశెట్టి సతీష్ మహేష్ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పరిసే రామలింగేశ్వర రావు (రామా) నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు వెంకటేశ్వరరావు,ఎం సతీష్ చంద్ర (టింకు) తుళ్ళూరు అనిల్ టి.శ్రీను కందిమళ్ళ సాయి సుమిత్ బిజెపి నాయకులు నల్లగట్ల రాంబాబు దుబ్బాక వెంకటేశ్వరరావు కాపు సంఘం నాయకులు జగడాల రంగయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏ.కొండూరు మండలంలో క్వాంటమ్ హార్డ్వేర్ ఉత్పత్తి నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన - స్టేట్ క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ శ్రీ బి శ్రీధర్

**- రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.కుమార్!**

**- ఏ.కొండూరు మండల తాసిల్దార్ ఉదయ భాస్కర్!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్,ఏప్రిల్.7**



ఏ.కొండూరు (మం) రామచంద్రపురం శివారు కోమటికుంటలో క్వాంటమ్ హార్డ్‌వేర్ ఉత్పత్తి నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన.స్టేట్ క్వాంటమ్ మిషన్ డైరెక్టర్ సీవీ.శ్రీధర్,క్వాంటమ్ పరికరాలు, టెక్నాలజీ,క్రయోజెనిక్స్, ఆల్గారిథమ్స్ ఇలా అన్ని రకాలైన తయారీ కొరకు అనువైన ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన అధికారులు.స్థలాలు పరిశీలించిన అనంతరం వివరాలను ప్రభుత్వా దృష్టికి తీసుకెళ్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ.కుమార్,ఏ.కొండూరు మండలం తహశీల్దార్ ఉదయ భాస్కర్,సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత మాజీ ఎంపీపీ లింగప్ప పై దాడి చేసిన సంజీవ్ రెడ్డి గౌడ్, బస్వరాజప్ప గౌడ్ లను వెంటనే అరెస్టు చేయాలి.

**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం.**

లింగప్పకు వ్యతిరేకంగా నిందితులు గ్రామంలో గ్రూప్ మీటింగ్ లు పెట్టీ ప్రజలను ఉసిగొల్పుతున్నారు.

నియోజకవర్గంలో దళితులపై బీజేపీ నాయకుల దాడులు పెరిగిపోతున్నాయి. నిందితుల నుండి లింగప్పకు ప్రాణ హాని ఉన్నది.ఈ నెల 10న కృష్ణ తహసీల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా. దళిత,ప్రజా సంఘాల ఐక్య వేదిక మక్తల్.కృష్ణా మండలం చేగుంట గ్రామంలోనీ దళిత మాజీ ఎంపీపీ లింగప్ప పై కరెంటు పోల్ విషయంలో జరిగిన ఘటనలో ఇదే గ్రామానికి చెందిన బీజేపీ సర్పంచ్ కొడుకు సంజీవరెడ్డి గౌడ్ బసవరాజప్ప గౌడ్లు కలిసి లింగప్ప పై మరియు భార్య, కొడుకు పై అకారణంగా దాడి చేసి లింగప్ప తల పగలగొట్టడం జరిగింది. ఈ క్రమంలో స్పృహ తప్పి పడిపోయిన లింగప్పను ఆసుపత్రికి తీసుకెళ్దామని బయలుదేరుతుంటే లింగప్ప ప్రయాణిస్తున్న కారును నిందితులు అడ్డుకొని రాళ్ల దాడి చేశారు. ఈ ఘటన జరిగి దాదాపు పది రోజులు కావస్తున్న నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయలేదు. ఇది అదునుగ చూసిన నిందితులు ఊర్లో ఉండే వివిధ వర్గాల ప్రజలను సమీకరించి లింగప్పను ఎలాగైనా సరే ఊరు విడిపించాలని, దీనికి మీరంతా సహకరించాలని ప్రజలను ఉసిగొలుపుతున్నారు. నిందితుల నుండి లింగప్ప కు ప్రాణహాని ఉన్నది. దళిత ప్రజా ప్రతినిధి పై దాడి చేసిన కూడా ఈరోజుటికి ప్రభుత్వ యంత్రాంగం కనీస



స్పందన కరువైంది. బిజెపి నాయకులు కాంగ్రెస్ దళిత నాయకుల పై దాడి చేస్తే ఆ పార్టీ ప్రతినిధులు కూడా దళితులకు అండగా నిలవడానికి ముందుకు రావడం లేదు. దళితులు ఏ పార్టీలో ఉన్నా కూడా భద్రత ఉండదనే విషయం ఈ ఘటన రుజువు చేస్తున్నది కావున దళిత మాజీ ఎంపీపీ లింగప్పను చంపడానికి ప్రయత్నించిన సంజీవరెడ్డి గౌడ్, బసవరాజప్ప గౌడ్ లను వెంటనే అరెస్టు చేయలని, లింగప్ప ఇంటి ముందు కట్టిన కరెంటు పోల్ దిమ్మెను తొలగించాలనే డిమాండ్ తో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన కృష్ణా తహసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.ఈ ధర్నా కార్యక్రమానికి ప్రజలు, ప్రజాస్వామికవాదులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దళిత ప్రజానికం పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమంలో బాధితుడు మాజీ ఎంపీపీ లింగప్ప తో పాటు డి చంద్రశేఖర్ కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, జీర్గల్ నగేష్ మాదిగ దళిత నాయకులు, కే ఎన్ పి ఎస్.నాయకులు విజయ్ కుమార్, నర్సింగప్ప లు పాల్గొన్నారు.

# తిరువూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనముగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు



**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్.7**

ఆదివారం తిరువూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో స్వర్గీయ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఈ దేశానికి వివిధ హోదాలలో చేసిన సేవలను గూర్చి తిరువూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెపాటి శ్రీనివాసరావు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు,పట్టణ అధ్యక్షులు జీవన్ బాబు కొనియాడినారు. నేటి తరానికి వారు ఆదర్శప్రాయులని కీర్తించినారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజా కృష్ణమోహన్,ఇజ్జాడ జగన్నాథం, చిన్నంశెట్టి నాగేశ్వరావు,జీడిమల్ల బాలు,చావల రంగయ్య,చక్రాల హరిబాబు,కొత్తగుండ్ల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాగితాలపై ఇండ్లు... నేలపై శూన్యం!

**- ఇందిరమ్మ ఇళ్లలో భారీ గోల్‌మాల్ ఆరోపణలు**

**- 20 ఏళ్ల క్రితం మంజూరు... పేదల పేర్లపై నిధులు మాయం**

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**

పేదల ఆశల పథకంగా నిలవాల్సిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సాటివారి గూడెం గ్రామ పంచాయతీలో అవకతవకల కూపంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగితాలపై ఇళ్లు మంజూరు చేసి నిధులు డ్రా చేసినప్పటికీ వాస్తవానికి భూమిపై ఒక్క ఇల్లు కూడా కనిపించకపోవడం సంచలనంగా మారింది. లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలు తమకు ఇప్పటికీ సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. అయితే అధికార రికార్డుల్లో మాత్రం తమ పేర్లపై దాదాపు 20 సంవత్సరాల క్రితమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిధులు కూడా విడుదల చేసినట్లు చూపిస్తున్నారని తెలిపారు. ఈ నిధులు ఎవరి చేతుల్లోకి వెళ్లాయో ఎవరూ వినియోగించుకున్నారో తెలియక తాము నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు లేని మాకు కాగితాలపై ఇళ్లు చూపించడం ఎంత వరకు న్యాయం? అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఎవరో చేసిన తప్పుకు తామే బలయ్యామని తమకు రావాల్సిన ఇల్లు ఇప్పటికీ దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై బాధితులు జిల్లా అధికారులను ఆశ్రయించి గ్రీవెన్స్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. తక్షణమే తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అలాగే గతంలో తమ పేర్లపై మంజూరైన నిధుల



దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఈస్టర్ పండగ సందర్భంగా అమ్మ ఆశ్రమశీలో అన్నదానం మరియు వస్త్ర దానం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు టౌన్ న్యూస్,ఏప్రిల్.7**



ఎన్టీఆర్ జిల్లా తిరువూరు అమ్మ ఆశ్రమంలో మిస్టర్ పండగ సందర్భంగా లక్ష్మీపుర గ్రామ కాపరస్తులు సుదిమెళ్ళ (వెంకటేశ్వరరావు లేటు) సుదిమెళ్ళ సుమలత దంపతుల కుమారులు పెద్ద కుమారుడు అయినటువంటి సుదిమెళ్ళ పవన్ కళ్యాణ్ తన తమ్ముడు అయినటువంటి సుదిమెళ్ళ (అఖిల్ లేటు ) ఈస్టర్ పండుగ సందర్భంగా స్థానిక తిరువూరు పట్టణంలో గల అమ్మ ఆశ్రమం నందు ఈరోజు అన్నదానం మరియు వస్త్ర దానం చేశారు అమ్మ ఆశ్రమ సేవకులు బొమ్మదేవర రవిచంద్ర మాట్లాడుతూ ఇంత కార్యం చేసిన సుదిమెళ్ళ సుమలత కుటుంబం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మరి ఇంకా ఎంతోమంది అనాధలకు అన్నదానం చేసే భాగ్యం శక్తి వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడి దయచేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ధన్యవాదాలు తెలియజేశారు.

# జాతీయ నాయకుల స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి.

**- బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం లో.మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.క్రిష్ణ మండలం కున్సిలో బీజేపీ పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బూత్ అధ్యక్షులు కొండనోళ్ల శరణగౌడ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతితులుగా పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప దేశ స్వతంత్రనంతరం దేశ విభజన శక్తుల కుటిల రాజకీయాలకు వ్యతిరేకంగా ఆ నాటి ప్రభుత్వం లో నుండి బైటికి వచ్చిన శంప్రసాద్ ముఖర్జీ, దీందయాల్ ఉపాధ్యాయ జనసంఘ్ పార్టీ ని స్థాపించి దేశ సమైక్యత స్ఫూర్తికి కృషి చేసి జనతాదళ్ లో విలీనం చేసారని వారి బాటలోనే 1980 ఏప్రిల్ 6 నాడు అటల్ బిహారి వాజపేయి, ఎల్ కే అద్వానీ బీజేపీ ని స్థాపించి జాతీయ సమైక్యతకు అంతొదయం కోసం కృసి చేసారని అన్నారు. వారి బాటలోనే మూడవ సారీ అధికారంలోకి వచ్చిన బీజేపీ గౌరవ ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలు ప్రజల ప్రయోజనాలు లక్షంగ పని చేస్తున్నారని అన్నారు. వారిని ఆదర్శనంగా తీసుకొని ప్రతి నాయకుడు కార్యకర్త పార్టీ అభివృద్ధి కీ కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు ఇడిగి జనార్దన్ గౌడ,

# బహుజన్ సమాజ్ పార్టీ మక్తల్.నారాయణ పేట నూతన అసెంబ్లీ కమిటీల నియామకం

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.**

బీఎస్పీ బలోపేతం అయితేనే బహుజనులకు రక్షణ

బహుజనులకు రాజ్యాధికారమే బీఎస్పీ లక్ష్యం!

మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ బీసమోల్ల యోసేప్

బాహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేస్తేనే బహుజనులకు రక్షణ ఉంటుందని బీఎస్పీ మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ బీసమోల్ల యోసేప్ అన్నారు.సోమవారం మక్తల్ పార్టీ కార్యాలయంలో బీఎస్పీ మక్తల్,నారాయణ పేట అసెంబ్లీ నూతన కమిటీల నియామకం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ బీఎస్పీ ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమని,అందుకోసం బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ ఏకమవ్వాలని తెలిపారు.70 ఏండ్ల నుండి ఆధిపత్య కులాల పార్టీలు బహుజన ప్రజలను మోసం చేస్తూ రాజ్యాధికారం చెలాయిస్తున్నాయని ఆరోపించారు.అనంతరం బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అసెంబ్లీ కమిటీల నియమించారు.మక్తల్ అసెంబ్లీ అధ్యక్షులుగా, కొక్కు



గౌతం,ఉపాధ్యక్షులుగా పరశురామ్,ప్రధాన కార్యదర్శిగా నీరడి మల్లికార్జున్,కార్యదర్శిగా కరకు బస్వరాజ్,కోశాధికారిగా మల్ రెడ్డి, ని నియమించారు.నారాయణ పేట అసెంబ్లీ అధ్యక్షులుగా దాసరి అశోక్,ఉపాధ్యక్షులుగా శివకుమార్,ప్రధాన కార్యదర్శిగా జి.హరీష్,కార్యదర్శిగా అరవింద్,కోశాధికారిగా రమేష్ ని నియమించారు.అనంతరం ఈ నెల 14న బీఎస్పీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్లో జరిగే అంబేద్కర్ జయంతి సభ కరపత్రాలను విడుదల చేశారు.నారాయణ పేట జిల్లా నుండి ప్రత్య నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జోనల్ ఇంచార్జ్ జుట్ల నరేందర్,మాజీ జిల్లా ఇంచార్జ్ గువ్వల తిరుపతి,జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్, జిల్లా ఈసి మెంబర్ వీరన్న, మక్తల్,నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య,బీఎస్పీ కోయిల మండల అధ్యక్షులు గడ్డం హనుమంతు, కృష్ణ మండల అధ్యక్షులు రవి కుమార్, బీఎస్పీనాయకులు అజయ్ కుమార్,వెంకటన్న ముదిరాజ్,సంజీవ్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు

# నాకు బతకాలని ఉంది ప్రాణాలు కాపాడండి అన్నా అంటూ తల్లిదండ్రులతో కలిసి వచ్చి జగ్గారెడ్డిని అడిగిన అమ్మాయి.

**ఏమైంది అంటూ ఆ అమ్మాయిని వివరాలు అడిగిన జగ్గారెడ్డి.**

**సంగారెడ్డి, ఏప్రిల్ 06,మన మహతి న్యూస్ :**

మాది సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహిర్ మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామం. నాకు క్యాన్సర్ కి తమ్ముడి లాంటి వ్యాధి వచ్చింది. ఇప్పటివరకు దాదాపు 5 లక్షల రూపాయలు ఖర్చు చేశాం.ఇక మా వద్ద డబ్బులు లేవు. మరో 5 లక్షల రూపాయలు అయితే చికిత్స పూర్తవుతుంది. ఈ వ్యాధి నయమవుతుంది అని డాక్టర్లు చెప్పారు. నన్ను కాపాడండి అన్నా అంటూ జగ్గారెడ్డికి వివరించినఅమ్మాయిప్రస్తుతం ఏ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు? ఇంకా ఎన్ని రోజులు ట్రీట్మెంట్ ఇవ్వాలని వివరాలు అడిగి తెలుసుకున్న జగ్గారెడ్డిఅధైర్య పడొద్దని.మిగతా చికిత్స కోసం ఖర్చు అయ్యే 5 లక్షల రూపాయలు తాను అందిస్తానని, భరోసా ఇచ్చిన జగ్గారెడ్డిప్రతి శనివారం తన ఇంటి వద్ద ప్రజల బాధలు తెలుసుకొని, వారికి సాయం అందించేలా జగ్గారెడ్డి నిర్వహించే దర్బార్ కార్యక్రమానికి వచ్చి తన బాధని చెప్పుకున్న అమ్మాయిలిచికిత్సకయ్యే 5 లక్షల రూపాయలు ఇస్తానని జగ్గారెడ్డి చెప్పడంతో ఆయనకు కృతజ్ఞతలు చెప్పి వెళ్ళిపోయిన అమ్మాయి, ఆమె తల్లిదండ్రులు.





# అమ్మపల్లి లోఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీహరి సోదరుడు వాకిటి శేషగిరి



**మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండల** పరిధిలోని అమ్మపల్లి లో ఈరోజు మొట్టమొదటి ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులసోదరడు వాకిటి శేషాగిరి..అమ్మపల్లి లో గోవిందమ్మ- తిమ్మప్పల ఇందిరమ్మ ఇంటిని వాకిటి శేషగిరి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది..ఈ సందర్భంగా వాకిటి శేషగిరి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రభుత్వం, రాష్ట్ర మంత్రివర్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నేది గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర క్రీడా ,పశుసంవర్ధక,శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది- ఇందిరమ్మ రాజ్య పాలన ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులకు,అందరికీ ఆత్మగౌరవంతో కూడిన నివాసం ఉండాలన్నదే మన ప్రభుత్వ సంకల్పం. గతంలో ఇందిరా గాంధీ పేదల కోసం ఇళ్లు నిర్మించిన స్ఫూర్తితో, నేడు మన రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున ?5 లక్షల ఆర్థిక సాయం అందించబడుతుంది అని వాకిటి శేషగిరి కొని అడారు..ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ చైర్మన్ మనస హనుమంతు , మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, వడ్వాట్ గ్రామ సర్పంచ్ జి. రవీందర్, అడివి సత్యారం మాజీ: సర్పంచ్ శివరాం రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి , అమ్మ పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బి: రవికుమార్ అమ్మపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కృష్ణ ,శ్రీనివాసులు ,రాములు,తమన్న , గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఇట్లు అమ్మపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కృష్ణ

# అధునాతన ఔషధ పరిశోధనలో సమగ్ర శిక్షణ

**గీతంలో ప్రారంభమైన నాలుగు రోజుల ఫార్మాఎక్స్ ప్లోర్-2026.**




**సంగారెడ్డి, ఏప్రిల్ 06,మన మహతి న్యూస్ :**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు బి.ఫార్మ్ చివరి ఏడాది విద్యార్థుల కోసం 'ఫార్మాఎక్స్ ప్లోర్-2026: అధునాతన ఔషధ పరిశోధన అంతరంగం' అనే నాలుగు రోజుల ప్రయోగశాల సమగ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.అత్యాధునిక పరిశోధనా సదుపాయాలు, వర్ధమాన ఔషధ అభివృద్ధి సాంకేతికతలను ఔత్సాహిక ఫార్మసిస్టులు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక విశిష్ట వేదికను కల్పించింది. ఇందులో పాల్గొంటున్నవారు అధ్యాపకులు, పరిశోధకులతో చురుకుగా సంభాషిస్తూ, ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో విస్తృతంగా ఉపయోగించే ఆధునిక పరికరాలు, వినూత్న పరిశోధన సాధనాలతో ప్రత్యక్ష అనుభవాన్ని పొందుతున్నారు.

సమగ్ర అభ్యాస అనుభవంలో భాగంగా, విద్యార్థులను



మార్గదర్శక ప్రయోగశాల పర్యటలకు తీసుకెళ్లి, అత్యాధునిక విశ్లేషణాత్మక పరికరాలను ప్రత్యక్షంగా చూసేందుకు వీలు కల్పిస్తున్నారు. మోల్ సాఫ్ట్ సాధనాలను ఉపయోగించి కంప్యూటేషనల్ డ్రగ్ డిజైన్ పై ప్రత్యేక సెషన్లు నిర్వహిస్తున్నారు. అలాగే అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలలో త్రీడీ ప్రింటింగ్ అనువర్తనంపై ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తున్న కీలక సాంకేతికతలలో హై-ఫెర్ఫార్మెన్స్ లిక్విడ్ క్రోమాటోగ్రఫీ (హెచ్పీఎల్సీ), ప్రిపరేటివ్ హెచ్పీఎల్సీ, హై-ప్రెజర్ హోమోజనైజర్స్ (హెచ్.పీ.హెచ్), రియోమీటర్ల వంటి అధునాతన ఫార్ములేషన్ అభివృద్ధి పరికరాలతో పాటు, ఇతర అత్యాధునిక ఔషధ విశ్లేషణ పరికరాలున్నాయి.ఈ కార్యక్రమం అధునాతన ఔషధ పంపిణీ వ్యవస్థలు, ఫార్ములేషన్ అభివృద్ధి, ఔషధ ఉత్పత్తులు ప్రయోగశాల



స్థాయి పరిశోధన నుంచి పారిశ్రామిక తయారీకి మారే కీలక పరివర్తనపై లోతైన అవగాహనను కల్పిస్తోంది. ఔషధ ఉత్పత్తుల భద్రత, సమర్థతను నిర్ధారించడంలో కీలకమైన అంశాలైన ప్రక్రియ ఆప్టిమైజేషన్, నాణ్యత హామీ, నియంత్రణ నిబంధనలు అమలుపై ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ పర్యవేక్షణలో, అధ్యాపక బృంద సహకారంతో డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ పూజా మిట్టల్ తదితరులు ఈ కార్యక్రమాన్ని సమర్థంగా సమన్వయం చేస్తున్నారు. ఇది గురువారం వరకు కొనసాగనుంది.

అనుభవపూర్వక అభ్యాసం పట్ల గీతం యొక్క నిబద్ధతకు, విద్యా పరిజ్ఞానానికి, పరిశ్రమ ఆధారిత ఔషధ పరిశోధనలకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చడానికి చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ఈ కార్యక్రమం ఓ నిదర్శనంగా నిలుస్తోంది.

# మైనర్ బాలిక హత్య కేసు ఛేదన నిందితుడి అరెస్ట్

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్**




**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట మండల** పరిధిలో మార్చి 31న జరిగిన ఐదేళ్ల బాలిక హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు.రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో సాంకేతిక ఆధారాలు, ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా దర్యాప్తు చేపట్టగా, నారాయణపేట మండలానికి చెందిన బక్క చిన్న నరసింహులు (42)ను అరెస్ట్ చేశారు. కేసు విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు.నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచి రిమాండ్కు తరలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మహిళలు, బాలికలపై జరిగే నేరాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు సూచనలు అనుమానాస్పద వ్యక్తులు / సంఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి పిల్లల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి కేసును త్వరగా ఛేదించిన డీఎస్పీ నల్లపు లింగయ్య, డీసీఆర్బి డీఏస్పీ మహేష్ లు, పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ.

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.**

**సమస్యల పరిష్కారానికి సంబంధిత ఎస్.హెచ్.ఓలకు తక్షణ ఆదేశాలు.**





**సంగారెడ్డి, ఏప్రిల్ 06,మన మహతి న్యూస్ :**

ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాలు లేకుండా మధ్యవర్తిత్వం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ముగిసిన సంగారెడ్డి పోలీసుల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్.

- ఆసాంతం హోరా, హోరీగా సాగిన టోర్నమెంట్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించిన క్రీడాకారులకు ఎస్పీ అభినందనలు.
- విజేతలు బహుమతులను ప్రధానం చేసిన ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.







**సంగారెడ్డి, ఏప్రిల్ 06,మన మహతి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ తెలిజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, టోర్నమెంట్ ఆసాంతం హోరాహోరీగా సాగిందనీ, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, ఉత్తమ ప్రతిభను ప్రదర్శించారన్నారు. క్రీడలు పోలీసు సిబ్బందిలో శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు.గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు రెట్టించిన ఉత్సాహంతో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపాలని, ఓడిన వారు ఇది ఒక పాఠంగా భావించి, విజయానికై కృషి చేయాలని అన్నారు. ఇలాంటి క్రీడలు మరిన్ని నిర్వంచడం జరుగుతుందని, ఎస్.హెచ్.ఓ లు క్రీడాకారులను ప్రోత్సాహంచాలని అన్నారు.టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను మునుముందు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక చేయడం జరుగుతుంది అన్నారు.ఈ టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఎస్పీ గారు మెడల్స్, పార్టీసీపెషన్ సర్టిఫికెట్ అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, నారాయణఖేడ్ డిఎస్పీ వెంకట్ రెడ్డి, ఎన్-9 బాడ్మింటన్ కోర్ట్ ఓనర్ నాగరాజు, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఎస్ఐలు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు నియోజకవర్గం సాధన కోసం సమరశీల పోరాటాలు

- రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల పిలుపు
- గూడూరులో భారీ ర్యాలీ
- తహసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పణ..



**గూడూరు, ఏప్రిల్ 6 మహతి న్యూస్ ప్రతినిధి :-** గూడూరు నియోజకవర్గం సాధన కోసం సమరశీల పోరాటాలు చేయాలని గూడూరు నియోజకవర్గ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఏసీ ) నాయకులు పిలుపునిచ్చారు. గూడూరు మండల కేంద్రంలోని కన్యక పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో గూడూరు నియోజకవర్గ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఏసీ ) ఆధ్వర్యంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆదివాసి వీరుడు కొమరం భీమ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ నాగ భవాని గారికి నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఏసీ ) నాయకులు మాట్లాడుతూ... నూతన నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా గూడూరు మండల కేంద్రాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గూడూరు మండలంలో అత్యధికంగా ఆదివాసి, గిరిజనులు, గిరిజనేతర ప్రజలు ఉన్నారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం రాజ్యాంగబద్ధంగా గూడూరు ప్రాంతాన్ని షెడ్యూల్డ్ ఏరియాగా గుర్తించారని చెప్పారు. అప్పటినుండి నేటి వరకు గిరిజన చట్టాలను ప్రభుత్వ అధికారికంగా అమలు చేస్తున్నారని చెప్పారు. గూడూరు మండల విస్తీర్ణం 41 గ్రామపంచాయతీలలో సుమారు 70 వేల మంది ప్రజలు నివసిస్తున్నారన్నారు. అందులో 70% వరకు ఆదివాసి, గిరిజనులు ఉన్నారని,మరో 30 శాతం మంది గిరిజనేతర ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రానికి 30 కిలోమీటర్లు, నర్సంపేట నియోజకవర్గం కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో గూడూరు మండల కేంద్రం ఉందన్నారు. గతంలో 1909 నుండి గూడూరు పాత తాలూకా కేంద్రం,అదే మాదిరిగా గూడూరు సమితిగా కూడా ఉండేదని,గూడూరును కేంద్ర బిందువుగా చేసుకొని అప్పటి ప్రభుత్వ యంత్రాంగం ప్రజాపాలనను సాగించేవారని తెలిపారు.గూడూరులో అపారమైన ఖనిజ వనరులు,అడవులు ఉన్నాయని వివరించారు. గూడూరు మండల కేంద్రంలో పోలీస్ సర్కిల్ కార్యాలయం,ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ కార్యాలయము,అటవీ శాఖ సబ్ డివిజన్ కార్యాలయం,సామాజిక ఆరోగ్య కేంద్రం,పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యు ఎస్ డివిజనల్ ఇంజనీరింగ్, ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాలు అందుబాటులో ఉన్నాయన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో డీలిమిటేషన్ లో భాగంగా నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను ప్రారంభించినట్లు వివరించారు,దీనికి అనుకూలంగా గూడూరు మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రత్యక్ష డిమాండ్తో ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గూడూరు మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గూడూరు నియోజకవర్గ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి విజ్ఞప్తి చేస్తున్నట్లు నాయకులు స్పష్టం చేశారు.

కార్యక్రమంలోమేరెడ్డి సురేందర్, రణధీర్, శ్రీపాల్ రెడ్డి, నూకల సురేందర్, భరత్ కుమార్ రెడ్డి, లింగా రెడ్డి , సుధీర్ రెడ్డీ, కత్తి స్వామి,ఎండీ ఖాసీం, చిట్టె వెంకన్న, వెంకట వెంకట కృష్ణా రెడ్డి, గుర్రం యాకాంబ్రం, చెల్పూరి వెంకన్న, బ్రహ్మాచారి, సంపత్ రావు, కటార్ సింగ్, సమ్మక్క, నునావత్ రాధా, సుచిత్ర, పద్మ, కొమ్మలు నాయక్, పింగిలి శ్రీనివాస్, చీర బిక్షపతి, నూకల ఉపేందర్, సైదులు, అనిల్, బెజ్జం రమేష్,బోడ ఎల్లయ్య, దారం శ్రీను, వీరన్న, అర్రం వీరస్వామి, చంటి స్వామి,సర్పంచులు, మాజీగూడూరు నియోజకవర్గం సాధన కోసం సమరశీల పోరాటాలు..

# రాట్ల భూక్య లత వెంకటేష్ రైల్వే సి టి ఐ లో పదవీ విరమణ పొందిన సందర్భంగా బంధుమిత్రులు శుభాకాంక్షలు







**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 6 మహతి న్యూస్ ప్రతినిధి :-**
హనుమకొండ జిల్లా రాంపూర్ రిసార్ట్ లో పదవి విరమణ పొందిన రాట్ల భూక్య లత వెంకటేశ్వర్లు దంపతులకు ఘనంగా ఆటపాటలతో బొకే శాలవలతో గిఫ్టుల తో శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు ముఖ్య నాయకులు కుమార్తె అల్లుడు జయశ్రీ వీరన్న నాయక్, కృష్ణ, ఉషశ్రీ , పొరిక లక్ష్మీ బాయి, సుజాత గులాబ్ సింగ్, శ్రీజ , సుమ శ్రీ, వనిత రవినాద్, ధన్ రాజ్ నాథ్, ధరణి, భారతి చంద్రశేఖర్, సోను, బాబి, సుగుణ జుమ్మలాల్, నితీష్, సుశీల తిరుపతి, రజిత మంజీ నాయక్, పార్వతి, సరస్వతి, హేమీ హేమ నాయక్, శంకర్ నాయక్, దేవ్ సింగ్, వసంత, పద్మ, బినీత పర్తి నాయక్, మధు నాయక్, విమల జెట్ మాల్, బద్రి లచ్చిరాం, లావుడియా పల్లవి రాజు నాయక్, మౌనిక మురళి నాయక్, రాణి సంతోష్, కవిత రఘు, యమున నారాయణ సింగ్, గౌతమి రామ్ లాల్, భారతీ ధరమ్ సింగ్, నాగార్జున, లడ్డు, వసంత, సత్య స్వామి, శారద, మొదలైన వారు బంధుమిత్రులు ఆర్.బి లత వెంకటేష్ దంపతులను ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు రాజకీయ నాయకులు మొదలైన వారు శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఆర్.బి లత వెంకటేష్ రైల్వే డిపార్ట్మెంట్ లో పదవీ విరమణ పొందిన సందర్భంగా బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలపడం జరిగింది..

## ఉప్పర్.పల్లి.గ్రామ.ప్రాథమిక పాఠశాలలో.ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు.



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్** మండలం ఉప్పర్ పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం ను జరుపుకోవడం జరిగింది.ఐదవ తరగతి విద్యార్థులు అధికార్లుగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించడం జరిగింది.కలెక్టర్ గా నానికుమార్, జిల్లా విద్యాది కారిగా పవన్, ఎంఈఓ గా శ్రీశాంత్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అఖిల్, ఉపాధ్యాయులుగా నందిని, గీత, తేజశ్రీ, మమత, దీపక్, వెంకటేష్, మహేష్, వరుణ్ తేజ, అరుణ్, నరేందర్, నాగార్జున్, హర్షవర్ధన్, రాజు లు వ్యవహరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రవితేజ,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రవీందర్ గార్లు మాట్లాడుతూ పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం జరుపుకోవడం వల్ల విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు,క్రమశిక్షణ,బాధ్యత భావం,సంభాషణ నైపుణ్యాలు పెరుగుతాయని పేర్కొన్నారు.అనంతరం స్వపరిపాలన దినోత్సవం లో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సురేష్, వార్డు సభ్యులు ఆంజనేయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శివమ్మ, పావని, జగదీష్ లు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్

**మన మహతి న్యూస్ దుమ్ముగూడెం**



దుమ్ముగూడెం మండలం చింతగుప్పలో ఐటిడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ కుమార్ సింగ్ కు గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ పూల బొకేతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కమ్యూనిటీ హాల్ను ప్రారంభించిన తర్వాత, గ్రామ ప్రజలకు ఈ భవనం ఉపయోగాలు, సామాజిక కార్యక్రమాలకు ఇది ఎంతగానో దోహదపడుతుందని అధికారులు వివరించారు. కార్యక్రమం అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ గారిని గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ మరియు చింతగుప్ప గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప ఇంజనీర్ హరీష్, సీఐ , దుమ్ముగూడెం కాంట్రాక్టర్ సంతోష్, డాన్ శీను, గ్రామ సర్పంచ్తో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ తాటి అనిత చొరవతో ఉచిత కంటి పరీక్షల శిబిరం

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**



లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి అనిత ఆధ్వర్యంలో శ్రీబాలాజీ ఐ కేర్ మరియు ఆప్టికల్ నేతృత్వంలో గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజలు మంచి స్పందన చూపించారు.పరీక్షల్లో గుర్తించిన కంటి సమస్యలపై వైద్యులు తగిన సూచనలు అందించారు. అవసరమైన వారికి నిర్ణయించిన తేదీలో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 15 ఏళ్ల డ్రైనేజ్ సమస్యకు చెక్..ఎమ్మెల్యే చొరవతో పండ్లు ప్రారంభం



**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
కొత్తగూడెం 52వ డివిజన్లో గత 15 సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజ్ సమస్యపై స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా దృష్టికి తీసుకెళ్లారు.సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో అధికారులు డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరిస్తున్నారు.ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి సహకరించిన ఎమ్మెల్యే, షాబీర్ పాషాకు 52వ డివిజన్ కార్పొరేటర్ బానోత్ కళావతి ధనరాజ్, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏఐతో దోమలను నియత్రించవచ్చు : ప్రొఫెసర్ రెడ్యా నాయక్



**: హైదరాబాద్** మహానగరంలో దోమల ఉద్ధృతికి నగరవాసులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. దోమకాటుతో సామాన్యుల నుంచి సంపన్నుల వరకు ఆస్పత్రుల పాలవుతున్నారు. క్యులెక్స్, ఎడిస్ దోమల కాటుతో డెంగ్యూ, మలేరియా జ్వరాలతో అల్లాడిపోతున్నారు. దోమల నివారణకు అనేస పద్దతులు పాటిస్తున్నప్పటికీ ఏ మాత్రం ఫలితం ఉండటం లేదు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన బల్దియా సంప్రదాయ పద్దతులకు స్వస్తి పలికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?తో దోమలను నియంత్రించేందుకు వినూత్న ప్రయోగం చేపట్టింది. దీనికోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం జీవశాస్త్ర విభాగం కూడా తన వంతు సహకారాన్ని అందిస్తూ దోమల నివారణలో కృషి చేస్తోంది. అసలు ఏఐ ద్వారా దోమల నివారణ సాధ్యమేనా, జీహెచ్ఎంసీ చేస్తున్న ఈ ప్రయోగం ఎంత వరకు సఫలీకృతం కావచ్చనే తదితర వివరాలను జీవశాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ రెడ్యా నాయక్? తెలిపారు.ఆ మూడు రకాల దోమలే ప్రమాదం : ప్రస్తుత ఉన్న పరిస్థితుల్లో ఏఐ ద్వారా దోమలను నివారించవచ్చని ప్రొఫెసర్ రెడ్యా నాయక్ తెలిపారు. ఏఐను ఉపయోగించి దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించవచ్చని, వాటిని నివారించడానికి అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. 3500 రకాలు దోమలు ఉన్నాయని, వీటితో ఎటువంటి హాని ఉండదని స్పష్టం చేశారు. కానీ 3 రకాలు దోమలు ఉన్నాయని, క్యూలెక్స్, ఎడిస్, ఎనాఫిలిస్ దోమలు చాలా ప్రమాదకమని హెచ్చరించారు. వాటి నుంచి జాగ్రత్తలు తీసుకుంటే మనం ఉపశమనం పొందవచ్చని, ఈ దోమలు మురుగునీరు, నిల్వఉన్న నీటిలో వృద్ధి చెందుతున్నాయని వివరించారు "దోమలను నివారించడానికి ఒక ఏరియాను ఎంపిక చేసుకొని ఫాగింగ్ చేసుకోవాలి. ఆ ఏరియా కవర్ అయ్యేలా ఫాగింగ్ చేయాల్సిన అవసరం ఉంది. మనం ఒక గల్లిలో ఫాగింగ్ చేస్తుంటే దోమలు మరో గల్లికి వెళ్తున్నాయి. ఫాగింగ్ సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల లోపు చేయాలి. మిగిలిన ఏ సమయంలో చేసిన ఫాగింగ్ వల్ల ఏ ఉపయోగం లేదు. దోమలను నివారించడానికి జీహెచ్ఎంసీ పూర్తి సహకారం ఇస్తాం. దోమలను నివారించడానికి నిత్య ప్రణాళికగా కృషి చేయాలి. లేదంటే దోమలు వస్తూనే ఉంటాయి" – ప్రొఫెసర్ రెడ్యా నాయక్?, ఉస్మానియా విశ్వవిద్యాలయం జీవశాస్త్ర విభాగం అధిపతి

దోమల వృద్ధిని నివారించబోతున్న జీహెచ్ఎంసీ : దోమల నియంత్రణపై జీహెచ్ఎంసీ సాంకేతిక అస్త్రాన్ని ఉపోయోగిస్తోంది. ఏఐ ఉపయోగించి దోమల నివారణకు జీహెచ్ఎంసీ కృషి చేయనుంది. ఓయూ జీవశాస్త్ర విభాగంతో కలిసి దోమల నియంత్రణకు ప్రయోగాలు జరుగుతున్నాయి. హైదరాబాద్? నగరంలో 14 రకాల దోమ జాతులను ఓయూ జీవశాస్త్ర విభాగం గుర్తించింది. నగరంలో 60 శాతం క్యూలెక్స్ దోమలు ఉన్నట్లు గుర్తించారు. క్యూలెక్స్ దోమలు మురుగునీరు, నిల్వఉన్న నీటిలో వృద్ధి చెందుతున్నాయి. నగరంలో కొత్తగా మాన్సోనియా దోమజాతి పట్టిందని, ఆర్మీజెరిస్ దోమలు గ్రామాల్లో నుంచి నగరానికి వలస వచ్చాయని అధికారులు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో 27 వేలకుపైగా దోమల హాట్ స్పాట్లను అధికారులు గుర్తించారు. ఏఐ, శాటిలైట్ ఇమేజ్?ల ద్వారా దోమలు వృద్ధి చెందే ప్రాంతాల గుర్తించి, లార్వాను గుర్తించి దోమల వృద్ధిని జీహెచ్ఎంసీ నివారించబోతుంది.ఎంటమాలజీ విభాగం పని తీరుపై తీవ్ర విమర్శలు : ఇంటింటి తనిఖీలు లేకపోవడంతో దోమకాటుతో జనం ఆస్పత్రి పాలవుతున్నారని, ట్రై కార్పొరేషన్ల పరిధిలో ఎంటమాలజీ విభాగం పని తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కార్పొరేషన్ల విభజనతో ఎంటమాలజి సిబ్బంది సరిపడా లేరిని అంటున్నారు. ఎంటమాలజి విభాగంలో గతంలో విధుల్లో 2500 మంది సిబ్బంది ఉన్నారని, డివిజన్ల సంఖ్య 300కు పెరగడంతో ప్రస్తుతం ఎంటమాలజి విభాగంలో అరకొర సిబ్బందే ఉన్నారు.

# అసలు ఆహార కల్తీ ఎలా జరుగుతుంది? - ఇలా తెలుసుకోండి




ప్రతి రోజు మనం తీసుకునే ఆహారం పాలతో మొదలుకుని కూరగాయలు, తేనె, ఉప్పు, పప్పులు, అల్లం, బెల్లం వరకు అన్నింటా కల్తీ రాజ్యమేలుతోంది. దీనికి నిదర్శనమే ఇటీవల హైదరాబాద్? నగరంలో కల్తీ అల్లం పేస్ట్?, టన్నుల కొద్ది మాంసాన్ని అధికారులు గుర్తించారు. నిత్యం ఏదో ఒక మూల ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించి కల్తీ ఆహారాన్ని గుర్తిస్తున్న పరిస్థితి కూడా ఉంది. మరి ఈ నేపథ్యంలో అసలుకి కల్తీకి మధ్య తేడాని ఎలా గుర్తించాలి? వంటింట్లో వాడే పసుపు, ధనియాలు, కారం వంటి వాటిలోనూ జరుగుతున్న మోసాలు ఏంటి? ఆరోగ్యం ఇవ్వాల్సిన పప్పుదినుసులు ఎలా అనారోగ్య కారకాలుగా మారుతున్నాయి అనే అంశాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.సీఎం రేవంత్ రెడ్డి అనేక వేదికలపై రాష్ట్రంలోని పిల్లలకు పోషకాల గురించి ఆందోళన వ్యక్తం చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక పేరుతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి ఆరోగ్య వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ 6 నుంచి 11 వరకు ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు నేడు నేచర్ క్యూర్ ఆస్పత్రిలో ఆహార భద్రతా అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు ఆహార పదార్థాలకు సంబంధించిన సేఫ్టీ స్టాండర్డ్స్ వివరాల గురించి చెప్పారు. ఆ విశేషాలు ఇప్పుడు తెలుసుకుందాం.పాల చిక్కదనం కోసం మైదా : ముందుగా పాలను పరిశీలిస్తే ఒకటి నాణ్యమైనది, ఇంకొకటి కల్తీ అయినవి పెట్టారు. డైటీషియన్లు మాట్లాడుతూ పాలలో ఎక్కువగా నీరు కలుపుతారన్నారు. పాల చిక్కదనం కోసం గంజి, మైదా పిండి వంటి కలుపుతారన్నారు. ప్రోటీన్? కోసం యూరియా కలపడం, మనకు సాధారణంగా పాలలో కేసిన్ అనే ప్రొటీన్? ఉంటుంది. దానిని డైల్యూట్? చేసినప్పుడు కేసిన్ తగ్గిపోతుంటుంది. దీని కారణంగా యూరియా కలుపుతారు. పాలు పగిలిపోకుండా ఉండటానికి పీహెచ్? మెయింటెన్ చేయడానికి సోడియం కార్బోనేట్స్ అనే కెమికల్స్ కలుపుతారు.పరీక్షల్లో పాలలో ఏవైనా పిండి లాంటివి కలిపితే అయోడిన్ టెస్టులు చేస్తే అవి వెంటనే బ్లూ కలర్?లోకి మారిపోతాయని వైద్యులు తెలిపారు. నార్మల్ పాలు అయితే వాటి రంగు మారదన్నారు. కల్తీ చేస్తే రంగు మారుతుందని టెస్ట్? చేసి మరీ చూపించారు. ఇంట్లో ఉండే వారు ఈ టెస్టులు చేసుకోవాలంటే సాధారణంగా ఫార్మసీలలో అయోడిన్ లభిస్తుందని వాటితో కల్తీ వాటిని కనిపెట్టొచ్చని తెలిపారు.కూరగాయలకు కృత్రిమ రంగులు : అలాగే తేనెను కూడా టెస్ట్? చేశారు. దీనిని పరీక్షించడం చాలా సులభమని వైద్యులు తెలిపారు. తేనేను ఒకసారి వాటర్?లో కలిపితే పూర్తిగా కలిసిపోతే అది కల్తీ తేనే అని తేనే సపరేటుగా ఉంటే అది స్వచ్ఛమైన తేనెగా గుర్తించాలన్నారు. కూరగాయల్లో కూడా కల్తీ ఉంటాయని వాటిని కూడా సాధారణ ప్రజలు గుర్తించలేరని చెప్పారు."పచ్చి బఠానిలను తీసుకుంటే అవి గ్రీన్ కలర్?లో ఉంటాయి. వాటిని నీటితో కడిగితే ఆ వాటర్? గ్రీన్? కలర్?లోకి మారితే అవి కృత్రిమ రంగు కలిగి కల్తీ అయ్యాయని చెప్పొచ్చు. డ్రై ఫ్రూట్స్?లో కూడా యాడెడ్ కలర్?వి ఉంటున్నాయి. ఈ మధ్యలో ఎక్కువ మంది ఉద్యోగాలు చేయడం వల్ల రెడీ టూ ఈట్? అనే దానికే మొగ్గు చూపుతున్నారు. యాడెడ్? కలర్? డ్రై ఫ్రూట్స్? రెండు రకాల రంగులు కలుపుతున్నారు. వాటిని అస్సలు తినకూడదు. మనం తినే బిర్యానీలో, మంచురియా, చికెన్ 65లలో ఈ కలర్స్ విపరీతంగా వాడుతున్నారు" –ఆహార భద్రత అధికారులు

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ ఏప్రిల్ 6:**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడా లో రూ 49.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులు తో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, బబ్లీ సింగ్, సుమన్,రమేష్, నరసింహ, దినేష్ యాదవ్, ఉమేష్, వెంకటేష్, శివ, నర్సింగ్ రావు,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా ప్రముఖులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భేటీ

**కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుపై సమాలోచనలులి**
**బంజారా సమాజం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆరాలి**







**హైదరాబాద్ : ఏప్రిల్ 6 మహతి న్యూస్ ప్రతినిధి :-**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ తో సమావేశం అయ్యారు. హైదరాబాద్ లోని ఆయన నివాసానికి వెళ్లి, డీటీ నాయక్ తో పాటు పలువురు బంజారా సామాజికవర్గ ప్రముఖులతో భేటీ అయ్యారు. ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో, బంజారా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, వారి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో కూడా ఎప్పుడు మంత్రివర్గంలో బంజారాలకు ప్రాతినిధ్యం లేకుండా లేదన్నారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో బంజారాలకు స్థానం కల్పించలేదని మండిపడ్డారు. తాము స్థాపించబోయే కొత్త పార్టీలో బంజారా సమాజానికి సముచిత గౌరవం, రాజకీయ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కొత్త పార్టీ విధివిధానాల రూపకల్పనలో బంజారా మేధావులు, ప్రముఖులు తమ అమూల్యమైన సలహాలు అందించాలని కోరారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షించే బంజారా యువతకు, నాయకులకు తమ పార్టీ సాదర స్వాగతం పలుకుతుందన్నారు. సమావేశంలో బంజారా ప్రముఖులు, ట్రైబల్ వెల్ఫేర్ మాజీ కమిషనర్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి లక్ష్మణ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ భీమ్లా నాయక్, బస్కీ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి హరి నాయక్, ట్రైబల్ ఎలక్ట్రిసిటీ బోర్డు అధ్యక్షుడు నారాయణ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ మీడియా సెక్రటరీ భీముడు నాయక్, ఎలక్ట్రిసిటీ డీఈఈ బాలాజీ నాయక్, తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, జాగృతి నాయకులు మోహన్ నాయక్, కళ్యాణ్ నాయక్, సక్రు నాయక్, రవి రాథోడ్, శివ నాయక్, రాంజీ నాయక్, మహేందర్ నాయక్, మానుకోట కళ్యాణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు.





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**
ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ చంద్రావతి తో కలిసి కలెక్టరు (177) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు...

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com